## మొదటి పేజీ తరువాయి

# నవంబర్‌లో విశాఖ సదస్సు..

నిర్వహించారు. సదస్సుకు ముందు రాష్ట్రంలోని ఐదు కీలక ప్రాంతాల్లో రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించి, స్థానిక ప్రత్యేకతలకు అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలని దిశానిర్దేశం చేశారు.

**ఎంఎస్ఎంఈలకు పెద్దపీట.. వినూత్న కార్యక్రమాలు**

ఈసారి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇందులో భాగంగా, భాగస్వామ్య సదస్సుకు ముందే రాష్ట్రంలోని 30 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపనలు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రీజినల్ కాన్ఫరెన్స్‌లో 'ఎంఎస్ఎంఈ షోకేస్' ఏర్పాటు చేసి వారి ఉత్పత్తులను ప్రదర్శించాలని, స్టార్టప్‌లకు పెట్టుబడులు సమకూర్చేందుకు 'షార్క్ ట్యాంక్' తరహా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాలని వినూత్న సూచన చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఈ ప్రాంతీయ సదస్సులకు అనుసంధానించాలని చెప్పారు.

విద్యార్థి దశ నుంచే పారిశ్రామిక స్ఫూర్తిని నింపేందుకు 7వ తరగతి నుంచే పాఠ్యాంశాల్లో ఎంట్రప్రెన్యూర్‌షిప్‌ను చేర్చాలని, 'ఇన్వెస్ట్ కడప' తరహా కార్యక్రమాలను అన్ని జిల్లాల్లో నిర్వహించాలని ఆదేశించారు.

**పాత ఒప్పందాల వేగవంతంపై దృష్టి**

సమీక్ష సందర్భంగా, గతంలో కుదిరిన ఒప్పందాలను (ఎంవోయూ) వేగంగా కార్యరూపంలోకి తీసుకురావడంపై సీఎం ప్రధానంగా దృష్టి సారించారు. 2024 జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి రూ.22.57 లక్షల కోట్ల విలువైన 714 ప్రాజెక్టులకు ఎంవోయూలు కుదిరాయని అధికారులు వివరించారు. వీటిలో రూ.16.6 లక్షల కోట్ల విలువైన 473 ప్రాజెక్టులు కన్వర్ట్ అయ్యాయని, 247 ప్రాజెక్టుల పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని (గ్రౌండింగ్) తెలిపారు. అక్టోబర్ చివరి నాటికి పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనల్లో 80 శాతం కన్వర్ట్ చేయాలని, కన్వర్ట్ అయిన వాటిలో 75 శాతం ప్రాజెక్టుల పనులు ప్రారంభించేలా పనిచేయాలని లక్ష్యంగా నిర్దేశించారు.

**రీజినల్ కాన్ఫరెన్స్‌ల షెడ్యూల్ ఖరారు**

రాష్ట్రంలోని ఐదు నగరాల్లో అక్టోబర్ 7 నుంచి 26 వరకు రీజినల్ కాన్ఫరెన్సులు జరగనున్నాయి.

అక్టోబర్ 7 (విశాఖపట్నం): ఏఐ, డేటా సెంటర్లు, ఐటీ, ఫార్మా, మెడ్‌టెక్.

అక్టోబర్ 12 (కాకినాడ): మారిటైమ్, షిప్ బిల్డింగ్, గ్రీన్ హైడ్రోజన్, ఆక్వా ఎగుమతులు.

అక్టోబర్ 16 (గుంటూరు): గవర్నెన్స్, రాజధాని నిర్మాణం, క్వాంటం వ్యాలీ, అర్బన్ ఇన్‌ఫ్రా.

అక్టోబర్ 23 (అనంతపురం): ఏరోస్పేస్, డిఫెన్స్, ఆటోమోటివ్, పునరుత్పాదక ఇంధనం.

అక్టోబర్ 26 (తిరుపతి): టూరిజం, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, స్పేస్ టెక్నాలజీ.

ఈ ప్రాంతీయ సదస్సుల్లోనే చాలా వరకు ఎంవోయూలు పూర్తవుతాయని, ప్రధాన సదస్సులో మాత్రం కీలక ప్రాజెక్టులు, ఉన్నత స్థాయి చర్చలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**ప్రపంచవ్యాప్తంగా ప్రచారం.. భారీగా రోడ్‌షోలు**

'ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్, థాట్ లీడర్‌షిప్' అనే థీమ్‌తో జరగనున్న ఈ సదస్సుకు అంతర్జాతీయంగా ప్రచారం కల్పించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. దేశీయంగా చెన్నై, బెంగళూరులో రోడ్‌షోలు పూర్తి కాగా, త్వరలో అహ్మదాబాద్, హైదరాబాద్, ముంబైలో నిర్వహించనున్నారు. సింగపూర్, దక్షిణ కొరియా, తైవాన్‌లలో అంతర్జాతీయ రోడ్‌షోలు పూర్తయ్యాయి. స్వీడన్, జపాన్, చైనాలోనూ త్వరలో జరగనున్నాయి. ఈ సదస్సుకు 11 మంది అంతర్జాతీయ మంత్రులు, 21 దేశాల ప్రతినిధులు ఇప్పటికే తమ షెడ్యూల్ ఖరారు చేసుకున్నారు. అక్టోబర్ 8న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించనున్నారు. మరోవైపు, కాపులుప్పాడలో నిర్మించే కన్వెన్షన్ సెంటర్‌ను బహుళ ప్రయోజనాలకు అనువుగా తీర్చిదిద్దాలని, రాజమండ్రిలోని సెంటర్‌ను గోదావరి పుష్కరాల నాటికి పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు.

# సమాజంలో అలజడి సృష్టించేలా వైకాపా వ్యవహారశైలి మంత్రి నాదెండ్ల

ఉపయోగించటాన్ని ఖండించారు. శాంతియుతంగా నిరసన తెలిపే అవకాశం, హక్కు ఉంటుందని.. దాన్ని పక్కనపెట్టి హింసకు దారితీసే పరిస్థితులు సృష్టించడం సమర్థనీయం కాదన్నారు. ఉపాధ్యాయుల పట్ల వైకాపా నేతలకు ఏ మాత్రం గౌరవం లేదని విమర్శించారు.

**ఏపీలో భారీ వర్షాలు.. లోతట్టు ప్రాంతాలు జలమయం**

కొవిడ్ సమయంలో ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద నిలబెట్టి విక్రయాలు చేయించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గొడ్డలి పార్టీ అధినేత జగన్ రెడ్డికి డీఎస్సీ, ఏపీపీఎస్సీ అంశాల మధ్య తేడా కూడా తెలియదని ఎద్దేవా చేశారు. ఏపీపీఎస్సీ అక్రమాలపై విచారణ న్యాయస్థానాల పరిధిలో ఉందని, ప్రతిపక్ష పార్టీకి నిజంగా ప్రజల పక్షాన నిలబడాలనే ఉద్దేశం ఉంటే అసెంబ్లీకి వచ్చి ఆధారాలతో చర్చించాలని సవాల్ విసిరారు. ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్న ప్రతిపక్ష సభ్యులు శాసనసభ వేదికను ఉపయోగించుకుని ప్రజా సమస్యలపై చర్చించాలని సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు.. అభ్యర్థుల ఎంపికపై జగన్ కీలక సూచనలు

తొక్కుతుందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎలాంటి కుట్రలు ఎదురైనా తట్టుకునేలా పార్టీ శ్రేణులు ముందస్తుగా సిద్ధంగా ఉండాలని, రీజినల్ కో-ఆర్డినేటర్లు ప్రత్యామ్నాయ ప్రణాళికలు కూడా సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఏపీలో వైద్యపరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయండి

వ్యవస్థను రాష్ట్రంలోకి ఆకర్షించాలని ప్రభుత్వం యోచిస్తోందని చెప్పారు. డేటాసెంటర్ల డిమాండ్‌కు అనుగుణంగా ఏపీలో యూనిఫైడ్ కంప్యూటింగ్ సిస్టమ్ సర్వర్లు, స్విచ్‌లు, రౌటర్ల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నంలో ఒక ఇంజనీరింగ్ సెంటర్/జీసీసీని ఏర్పాటు చేయాలని కోరారు. సిస్కో ఇండియా ఎండీ హరీష్ కృష్ణన్ మాట్లాడుతూ.. ఏపీలో 50వేలమంది యువతను నెట్‌అకాడ్ యాక్సెస్, ఐటీ, ఇతర పరిశ్రమల్లో అత్యంత నైపుణ్యం గల శ్రామిక శక్తిగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వంతో గతేడాది మార్చిలో ఒప్పందం చేసుకున్నామని, ఇప్పటికే అమలులో ఉందని తెలిపారు. విశాఖపట్నంలో ఇన్నోవేషన్ సెంటర్, తిరుపతిలో సీఓఈ, విజయవాడ స్మార్ట్ సిటీ, ఏపీ ఫైబర్‌నెట్ (22,500 కి.మీ.) ప్రాజెక్టుల్లో తాము భాగస్వామ్యం వహించినట్లు చెప్పారు. ఏపీ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు.

**ఏపీలో కాంపొనెంట్స్ తయారీ పార్కు అభివృద్ధి చేయండి**

చైనాకు చెందిన ప్రముఖ స్మార్ట్ ఫోన్ తయారీ సంస్థ వివో ఇండియా ప్రెసిడెంట్ అర్జిత్ సేన్ (గవర్నమెంట్ ఎఫైర్స్ & స్ట్రాటజిక్ ఎంగేజ్‌మెంట్)తో మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తిరుపతిలో వివో మొబైల్స్ కాంపోనెంట్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. వివో సరఫరాదారుల కోసం ఒక కాంపోనెంట్స్ తయారీ పార్క్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. వివో, దాని అనుబంధ సంస్థల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి ఒక 'సప్లై చైన్ సమావేశాన్ని' నిర్వహించాలని మంత్రి లోకేశ్ సూచించారు. వివో ఇండియా ప్రెసిడెంట్ అర్జిత్ సేన్ మాట్లాడుతూ... వివో మొబైల్ ఇండియా ప్రతిఏటా 154.2 మిలియన్ యూనిట్ల మొబైల్ యూనిట్లను తయారీ చేస్తూ స్మార్ట్ ఫోన్ మార్కెట్‌లో అగ్రగామిగా ఉందని తెలిపారు. దేశంలో విక్రయించే ఫోన్లలో 99శాతానికి పైగా (మదర్‌బోర్డులు, 90% పైగా బ్యాటరీలు, ఛార్జర్‌లతో సహా) గ్రేటర్ నోయిడాలోనే తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చిస్తామని అర్జిత్ సేన్ తెలిపారు.

# న్యాయవాదుల నాణ్యతే న్యాయ వ్యవస్థకు బలం

ఈ నేపథ్యంలో ప్రతి న్యాయమూర్తి, న్యాయవాది, విద్యావేత్త దాన్ని నిరంతరం అధ్యయనం చేయక తప్పదని పేర్కొన్నారు. తొలి న్యాయ శిక్షా సమ్మాన్ అవార్డును అందుకున్న ప్రొఫెసర్ రణ్‌బీర్ సింగ్‌ను ఆయన తన గురువుగా అభివర్ణించారు. అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రదీప్ కుమార్ రాయ్ తదితరులు ఈ సందర్భంగా ప్రసంగించారు.

# ట్రంప్-జిన్‌పింగ్ భేటీకి ముందే కీలక డీల్..

స్టాక్ మార్కెట్లకు సానుకూలంగా మారే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.అయితే దీనితో వాణిజ్య వివాదాలన్నీ పరిష్కారమైనట్లు కాదని నిపుణులు చెబుతున్నారు. అధునాతన సాంకేతికత, పెట్టుబడులు, కృత్రిమ మేధ, భద్రత వంటి అంశాలు ఇంకా చర్చల్లో ఉన్నాయి. జాతీయ భద్రతకు ముప్పు కలిగించే ఏఐ ఘటనలపై పరస్పరం సమాచారం ఇచ్చుకునే విధానంపైనా చర్చ జరిగే అవకాశం ఉంది.ఇరాన్, తైవాన్ అంశాలు కూడా ట్రంప్-జిన్‌పింగ్ చర్చల్లో కీలకంగా మారనున్నాయి. ఇరాన్‌తో చైనా సంబంధాలు, తైవాన్‌పై అమెరికా వైఖరిని జిన్‌పింగ్ ప్రశ్నించే అవకాశం ఉంది. అయితే తాజా వాణిజ్య సంధి పొడిగింపుతో ఈ సమస్యలకు పరిష్కారం లభించలేదు.జిన్‌పింగ్ పర్యటన శుక్రవారం వరకు కొనసాగనుంది. గురువారం వైట్‌హౌస్‌లో అధికారిక స్వాగత కార్యక్రమంతో పాటు విందు జరగనుంది. ఇరు దేశాల మధ్య మరిన్ని ఒప్పందాలు కుదురుతాయా? అన్నది ప్రధాన చర్చగా మారింది.

# మచిలీపట్నం మండలాల్లో వైసీపీ వర్సెస్ టీడీపీ!

వాగ్వాదానికి దిగారు. దీంతో అధిష్టానం జోక్యం చేసుకుని చక్కదిద్దింది. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో మున్సిపాలిటీ, రూరల్ మండలాల్లో క్లీన్ స్వీప్ చేయాలని జనసేన-టీడీపీ కూటమి వ్యూహాలు రచిస్తోంది.ఇక, వైసీపీ విషయానికి వస్తే.. గతంలో ఇక్కడ బలంగా ఉన్న మాజీ మంత్రి పేర్ని నాని ఆయన కుమారుడు పేర్ని కిట్టు స్థానిక సమస్యలపై పోరాడుతున్నారు. అధికార పార్టీల వైఫల్యాలను, మున్సిపల్ అధికారుల తీరును ఎండగడుతున్నారు. తద్వారా క్యాడర్‌లో జోష్ నింపేందుకు పేర్ని నాని ప్రయత్నిస్తున్నారు. మరోవైపు సామాజిక సమీకరణాల విషయానికి వస్తే.. మచిలీపట్నం రూరల్, అర్బన్ ప్రాంతాలలో కాపు, గౌడ, మత్స్యకార సామాజిక వర్గాల ఓటర్లు అభ్యర్థుల గెలుపోటములను శాసిస్తారు. ప్రస్తుతం కూటమికి ఈ వర్గాల నుంచి బలమైన మద్దతు లభిస్తుండగా, వైఎస్సార్సీపీ తన పాత ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తోంది.మొత్తంగా చూస్తే, ప్రస్తుతం మచిలీపట్నం రాజకీయాలు మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరిల నేతృత్వంలో అధికార కూటమి హవా నడుస్తుండగా, ప్రతిపక్ష వైసీపీ పుంజుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అదేసమయంలో పేర్ని తన హవాను నిలబెట్టుకునేందుకు.. ముఖ్యంగా వారసుడి కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### మాజీ ఎమ్మెల్యే, కందుకూరు వైసీపీ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 24)

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలని మాజీ ఎమ్మెల్యే, కందుకూరు వైసీపీ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండల కేంద్రమైన ఉలవపాడులో గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కందుకూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి పంచాయతీలో కూటమి ప్రభుత్వం అధికారంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసి అడ్డదారిలో గెలవాలి అనే విషసంస్కృతితో జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులను గెలిపించుకోవాలని అధికార కూటమి ఉందన్నారు. మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న చిన్న విషయాలు ప్రక్కన పెట్టి కార్యకర్తలతో మమేకమై, గతంలో మన ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. కష్టపడ్డ వారికే వైసీపీ పార్టీ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాబోయే ఎన్నికలను ప్రణాళిక ప్రకారం ఎదుర్కొని అన్ని జడ్పీటిసి, యంపిటిసిలు, సర్పంచ్‌ల స్థానాలను కైవసం చేసుకోవాలన్నారు. గెలుపు మీది, సహాయ సహకారాలు నావి అని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ తరపున ఉన్న కమిటీల నాయకులకు పార్టీ ఐడి కార్డులు పంపిణీ చేశారు.

# ఘనంగా ఎస్ఎస్ఎన్‌లో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)

స్థానిక మంగమూరు రోడ్‌లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా గురువారం ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ వై సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సేవా పథకం విద్యార్థులలో సేవాభావం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సమాజాభివృద్ధిలో యువత చురుకుగా పాల్గొనాలని, ఎన్ఎస్ఎస్ నినాదమైన నాట్ మీ బట్ యు నేను కాదు నీవు అనే సేవాభావాన్ని ప్రతి విద్యార్థి ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి రాజేంద్రబాబు, డి హనుమారెడ్డి, బి శ్యామల, వి సౌజన్య, వైస్ ప్రిన్సిపాల్ టి రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, అధ్యాపకులు ఆర్ జోసెఫ్, కె చిరంజీవి, పి కాజా, డి గఫూర్, తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం మండలం ప్రత్యేక అధికారి పి సుజాత



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టెంబర్ 24)

మార్కాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారిగా డాక్టర్ పి సుజాత గురువారం ఉదయం బాధ్యతల స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి సుజాతకు పలువురు మండల అధికారుల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సుజాత మాట్లాడుతూ మండల పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రజా సమస్యల పరిష్కారానికి దృష్టి సాధిస్తానని అన్నారు.అధికారుల సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాల చెన్నయ్య డిప్యూటీ ఎంపీడీవో, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 24)

మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు గురువారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవర్చుకోవాలని, సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. "నేను కాదు – నువ్వు" అనే ఎన్ఎస్ఎస్ నినాదాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల మానసిక వికాసం పొంది ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని, నాయకత్వ లక్షణాలు అలవడతాయని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై సుధాకరబాబు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆవిర్భావం, ప్రాముఖ్యతను వివరించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సామాజిక స్పృహ, పర్యావరణ పరిరక్షణ, సేవా తత్పరత, దేశభక్తి కలిగి ఉండాలని తెలిపారు. కళాశాలలో వాలంటీర్లు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను గురించి తెలిపి, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని వాలంటీర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అన్నవరప్పాడులో ఘనంగా గణేష్ ఉత్సవాలు

### వినాయకునికి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)

అన్నవరప్పాడులో శ్రీకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, డివిజన్ నాయకులు గడ్డం ఆదినారాయణ, యాలటూరి రవి, యాలటూరి వేణు,గంజిరపల్లి జగదీష్, సబ్బవరం మూర్తి, బోడా రామకృష్ణతో పాటు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.











ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
25.09.26 శుక్రవారం


# ప్రతి ఎకరంలోనూ సాగు జరగాలి

## రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- కరువు పరిస్థితులున్నా రైతులు ధైర్యంగా ఉండాలి
- ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం పూర్తి మద్దతు
- ప్రభుత్వం అందించే విత్తనాల పంట దిగుబడులను "బై-బ్యాక్" ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- పొగాకు రైతులకు ఉపశమనం - రూ.94 కోట్లు విడుదల
- ఎక్సెస్ క్రాప్ పై అపరాధ రుసుము రద్దుకు కేంద్రంతో చర్యలు
- ఒంగోలులోని బచ్చల బాలయ్య కళ్యాణ మండపంలో
- ఆత్మ సౌజన్యంతో "కిసాన్ మేళా 2026"



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 24)

ప్రతి ఎకరంలోనూ సాగు జరగాలని, రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం ఒంగోలులోని బచ్చల బాలయ్య కళ్యాణ మండపంలో ఆత్మ సౌజన్యంతో నిర్వహించిన "కిసాన్ మేళా 2026 - రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి" కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ముప్పవరపు సుచిత్రతో కలిసి వ్యవసాయ, సంబంధిత శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శనా స్టాళ్లను మంత్రి పరిశీలించి, అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి స్వామి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, తీవ్రమైన ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ కరువు పరిస్థితులు ఎదురవుతున్నప్పటికీ, రాష్ట్రంలోని ఏ ఒక్క ఎకరం పొలాన్ని కూడా విత్తనం వేయకుండా వదిలేయకూడదనేది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు ఆధునిక సేద్యపు పద్ధతుల పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ పై ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 58 శాతం వర్షపాత లోటు నమోదై తీవ్ర కరువు పరిస్థితులు ఉన్నప్పటికీ రైతులు అధైర్యపడవద్దని ఆయన కోరారు. భూమిలో సరిపడా తేమ లేకపోయినా వర్షం పడగానే మొలకెత్తేలా ప్రత్యేకంగా కోటింగ్ చేసిన పిఎమ్ సీడ్స్ చల్లడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, దీని వల్ల ప్రతి ఎకరంలోనూ కనీసం పశువులకు మేతైనా పండుతుందని వెల్లడించారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీ పై పంపిణీ చేసే ప్రత్యామ్నాయ విత్తనాల ద్వారా వచ్చే దిగుబడులను 'బై-బ్యాక్ పాలసీ' కింద ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. గోదావరి జిల్లాల్లో ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన గుర్తుచేశారు.

పొగాకు రైతుల సమస్యలపై ప్రభుత్వం అత్యంత వేగంగా స్పందించిందని మంత్రి తెలిపారు. లో-గ్రేడ్ పొగాకు కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ. 94 కోట్లు విడుదల చేసి సపోర్ట్ ఇచ్చామని ఆయన వివరించారు. అలాగే ఎక్సెస్ క్రాప్‌పై ఎలాంటి అపరాధ రుసుము (పెనాల్టీ) విధించవద్దని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వ్యవసాయ మంత్రుల బృందం ఢిల్లీ వెళ్లి కేంద్రంతో సంప్రదింపులు జరిపిందని, త్వరలోనే ఇందుకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయని చెప్పారు. నీటి కొరత ఉన్నందున రైతులు సాంప్రదాయ పంటలపైనే ఆధారపడకుండా, తక్కువ నీటితో ఎక్కువ రాబడినిచ్చే జొన్న, సజ్జ, మినుము, పెసర, కొర్రలు, రాగులు వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. రైతు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వం పిఎమ్ కిసాన్ కింద ఇచ్చే రూ.6,000 కు తోడు, రాష్ట్ర ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రూ.14,000 కలిపి ఏటా ప్రతి రైతు కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. జిల్లాలో ఇ-పంట నమోదు వేగవంతంగా జరుగుతోందని, అర్హులైన ప్రతి రైతుకూ నష్టపరిహారం, ఇన్సూరెన్స్ వర్తింపజేస్తామని చెప్పారు. పశ్చిమ ప్రాంతాలకు నీటి వసతి కోసం వెలుగొండ ప్రాజెక్టు నీటిని గుండ్లకమ్మ, పాలేరు రిజర్వాయర్లకు తరలించేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు మళ్లించి పంటలను కాపాడుకోగలిగామని మంత్రి గుర్తుచేశారు. అదే బాటలో ఉత్తరాంధ్ర, పశ్చిమ ప్రాంతాలకు నీటి వసతి కల్పిస్తున్నామని చెప్పారు. వెలుగొండ ప్రాజెక్టు నీటిని గుండ్లకమ్మ, పాలేరు రిజర్వాయర్లతో పాటు ముసి నదికి, నాగార్జున సాగర్ ఆయకట్టుకు కేటాయిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నామని, సెకండ్ ఫేజ్ పనుల ద్వారా పశ్చిమ ప్రాంతాలకు కూడా సాగునీటి కొరత తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయి అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి కిసాన్ డ్రోన్లు, మట్టి పరీక్షలు, ఆధునిక పరిజ్ఞానంపై ▶ 4లో

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్పీ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 24)

మార్కాపురం జిల్లాకు నూతనంగా నియమితులైన ఎస్పీ పంకజ్ కుమార్ మీనా గురువారం తన బాధ్యతలను జిల్లా పోలీసు కార్యాలయంలో స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీతను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, ఎస్పీ పంకజ్ కుమార్ మీనా జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితిపై చర్చించారు. ప్రజలకు ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలు, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రతకు సంబంధించిన పలు అంశాల పై వారు సమీక్షించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా పోలీసు యంత్రాంగం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో ▶ 4లో

## మార్కాపురం జిల్లా నూతన ఎస్పీగా పంకజ్ కుమార్ మీనా బాధ్యతల స్వీకరణ

### శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళలు భద్రతకు అధిక ప్రాధాన్యత




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 24)

మార్కాపురం జిల్లా నూతన ఎస్పీగా పంకజ్ కుమార్ మీనా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్పీని జిల్లాలోని పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మార్కాపురం జిల్లాలో ప్రజల భద్రతకు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారిస్తానని మార్కాపురం జిల్లా తొలి ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పంకజ్ కుమార్ మీనా తెలిపారు. గురువారం మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను మొదటిసారిగా ఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తున్నందుకు ముఖ్యమంత్రి, డీజీపీ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శాంతిభద్రతలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని, చట్ట ప్రకారం ముందుకు వెళ్తానని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మార్కాపురం జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, రెవెన్యూ అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. జిల్లాలో ఘాట్ రోడ్లు, జాతీయ, రాష్ట్ర రహదారులు ఎక్కువగా ఉన్నందున రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు, వాటి నివారణ పై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తానని జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళల భద్రతకు ▶ 4లో



## ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టిపెట్టాలి

### రాష్ట్ర సాంఘీక,సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 24)

ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి, అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వర పరిష్కారానికి మరింత దృష్టి పెట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ఈ వర్గాలపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడిన వారికి కూడా త్వరగా శిక్ష పడేలా విచారణలు వేగవంతం చేయాలన్నారు. గురువారం ప్రకాశం భవనంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధ్యక్షత ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రితో పాటు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు పాల్గొన్నారు. గత సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్ ఈ సందర్భంగా నివేదించారు. అనంతరం మంత్రి స్వామి ▶ 4లో

## పోలీస్ శిక్షణా కాలంలో ఇచ్చే పారితోషకం రూ.12,500లకు పెంపు

- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి
- మహిళా పోలీసులు పోలీస్ విధులతో పాటు కుటుంబ బాధ్యతలను కూడా సమర్ధవంతంగా పోషించాలి
- ఉద్యోగ విధుల పట్ల అంకిత భావం, సానుభూతి, సంగ్రతలో పని చేయాలి
- జిల్లా కలెక్టర్ పి రాజా బాబు
- మహిళా పోలీసులు క్రమ శిక్షణతో నడిచి శాఖకు మంచి పేరు తేవాలి
- జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 24)

సమాజంలో మహిళలు అంటే ఉండే చిన్న చూపు చేరిపెలా మహిళా పోలీసులు విధుల భాధ్యతలు సమగ్రంగా పోషించాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమం, విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం స్థానిక ఒంగోలు పోలీస్ శిక్షణా కాలేజి నందు మహిళా కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమములో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల కఠోర శిక్షణ అనంతరం ప్రత్యక్ష విధులలో చేరడం జరుగుతోందన్నారు. ఉదయం 5.45 గంటల నుండి సాయంత్రం వరకు వివిధ అంశాలలో శిక్షణ అనంతరం కొంత బరువు తగ్గారని, తదుపరి విధులు నిర్వహిస్తూ శరీర దారు ఢ్యాన్ని యోగా వంటి వాటి ద్వారా కాపాడుకోవలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ శిక్షాణా కాలంలో ఇచ్చే స్టైఫెండ్ ను రూ.4500 ల నుండి రూ.12500 లకు











# ప్రతి ఎకరంలోనూ సాగు జరగాలి





తగిన సలహాలు అందించాలని మంత్రి ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులందరూ ఒడిసిపట్టుకోవాలని, వాతావరణ, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణ వైపు మొగ్గు చూపాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కిసాన్ మేళా కేవలం ఒక శిక్షణా కార్యక్రమం మాత్రమే కాదని, వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు రైతుల మధ్య ఆలోచనలు, అనుభవాలను పంచుకునే ఒక ఉన్నతమైన 'నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్' వేదిక అని కొనియాడారు. జిల్లాలోని 372 రైతు సేవా కేంద్రాలు, గ్రామ సచివాలయాల ద్వారా నిరంతరం సేవలు అందుతున్నప్పటికీ, ఇటువంటి కిసాన్ మేళాల ద్వారా రైతులు నేరుగా శాస్త్రవేత్తలతో మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గడం, మార్కెట్‌లో ధరల అస్థిరత, అంతర్జాతీయ మార్కెట్ ప్రభావాల వల్ల వ్యవసాయం సవాలుగా మారిందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రతికూల వాతావరణం, ప్రతి సంవత్సరం మారే పరిస్థితులను తట్టుకోవడానికి ఒకే రకమైన పరిష్కారం సరిపోదన్నారు. మండల, గ్రామీణ స్థాయిలో రైతుల అవసరాలకు తగినట్లుగా విధానాలు మారాలని తెలిపారు. అందరూ ఒకే రకమైన పంటను సాగు చేయడం వల్ల మార్కెట్‌లో ధర పడిపోయి నష్టపోవాల్సి వస్తుందని, అందుకే రైతులు కొంత ఓర్పుతో పంటల వైవిధ్యీకరణను అలవర్చుకోవాలని సూచించారు. ఈ సమస్యల పరిష్కారానికి వ్యవసాయ శాఖ ఒక్కటే కాకుండా హార్టికల్చర్, ఫిషరీస్, సెరికల్చర్ వంటి అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జెడీ అగ్రికల్చర్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా క్లస్టర్లను ఏర్పాటు చేసి, అందులో శాస్త్రవేత్తలు, వివిధ శాఖల అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక కమిటీలు నియమించాలని చెప్పారు. మండల, గ్రామ స్థాయిల్లో రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, ప్రభుత్వ పథకాల సమాచారాన్ని అందించడానికి ప్రత్యేక సభలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందిస్తూ, ప్రతికూల పరిస్థితుల్లోనూ రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ముప్పవరపు సుచిత్ర మాట్లాడుతూ రైతాంగానికి అనుకూలమైన సమాచారాన్ని, ప్రభుత్వ పథకాలను సరైన సమయంలో చేరవేసి, శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రస్తుతం ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ ప్రభావాలు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం వర్షాల కోసం ఎదురుచూడటం మాత్రమే కాకుండా, వర్షాభావం లేదా వాతావరణ మార్పులు సంభవించినప్పుడు పంటలను ఎలా కాపాడుకోవాలనే దానిపై ముందస్తు ప్రణాళికలు అవసరమని గుర్తుచేశారు. రైతు సుదీర్ఘ అనుభవం, శాస్త్రవేత్తల సాంకేతిక విజ్ఞానం, వ్యవసాయ అధికారుల సకాలపు సూచనలు, ఈ మూడూ సమన్వయంతో పనిచేసినప్పుడే వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు సాధించడం సాధ్యమవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. రైతులకు ఏ పంట వేయాలి, నీటిని ఏ విధంగా పొదుపు చేయాలి, సాంకేతిక పద్ధతులను ఎలా పాటించాలి అనే విషయాలపై ముందస్తు సమాచారం కచ్చితంగా అందాలని స్పష్టం చేశారు. అలాగే, వ్యవసాయ, అనుబంధ శాఖలు అందిస్తున్న సేవలు, ప్రభుత్వ పథకాల గురించి ప్రతి రైతుకూ పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పథకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పడమే కాకుండా, అవి నిజంగా అర్హులైన ప్రతి రైతుకూ చేరుతున్నాయో లేదో చూడటమే అసలైన బాధ్యత అని పేర్కొన్నారు. రైతు సమస్యను మన సమస్యగా భావించి పరిష్కార దిశగా సాగాలని, రైతులను సమాచారంతోనూ, వ్యవసాయాన్ని శాస్త్రీయ పద్ధతులతోనూ బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి గోపీచంద్, ఆత్మ పీడీ రత్న మంజుల, శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్పీ

రెవెన్యూ, పోలీసు తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వారు పేర్కొన్నారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేలా చర్యలు చేపట్టడం వంటి అంశాల పై ఇరువురు అధికారులు చర్చించారు. జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించేందుకు అవసరమైన చర్యలను సమన్వయంతో చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నూతన ఎస్పీ పంకజ్ కుమార్ మీనాకు జిల్లా కలెక్టర్ విజయ సునీత శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పోలీసుశాఖతో సమన్వయంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు.

# మార్కాపురం జిల్లా నూతన ఎస్పీగా పంకజ్ కుమార్ మీనా బాధ్యతల స్వీకరణ

అధిక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ప్రజలు ఎప్పుడైనా తనకు సమాచారం అందించవచ్చని తెలిపారు. అనంతరం జిల్లాలోని మార్కాపురం, కనిగిరి సబ్ డివిజన్ల పరిధిలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మార్కాపురం ఓఎస్డీ నవజ్యోతి మిశ్రా, మార్కాపురం డీఎస్పీ యు నాగరాజు, సీఐలు, ఎస్ఐలు నూతన ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టిపెట్టాలి







మాట్లాడుతూ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 1756 మంది బాధితులకు రూ.14.24 కోట్లకు పైగా పరిహారం అందించామన్నారు. ఇందులో పాత బకాయిలు కూడా ఉన్నాయన్నారు. ఈ ఏడాది ప్రకాశం జిల్లాలో 58 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని, వీటిలో 9 కేసులు కోర్టులలో విచారణలో ఉన్నట్లు చెప్పారు. మిగతావి ఛార్జ్ షీటు దాఖలు చేసే స్థితిలో ఉన్నట్లు వివరించారు. కేసుల విచారణ త్వరగా ముగిసి దోషులకు కఠిన శిక్షలు పడేలా పోలీసులు, కోర్టుల స్థాయిలో విచారణ వేగవంతం చేయాలని మంత్రి చెప్పారు. పౌరహక్కుల దినోత్సవం కూడా మరింత సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గస్థాయిలో నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాల గురించి కమిటీ సభ్యులకు కూడా ముందస్తు సమాచారం ఇవ్వాలని మంత్రి సూచించారు. ఆయా సమావేశాలకు హాస్టల్ వార్డెన్లు, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు కూడా హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి చిత్తశుద్ధితో ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో 600 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు కార్పొరేట్ సంస్థలతో బోధన అందిస్తున్నామని, తద్వారా ఐఐటి, నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా ప్రభుత్వం సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ పిల్లలు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా ఒంగోలులో అంబేద్కర్ స్టడీ సర్కిల్ కూడా అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా జర్మన్, ఇజ్రాయిల్ భాషలలో కూడా శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. నైపుణ్యాభివృద్ధి, యుపిఎస్సి పోటీ పరీక్షలకు కూడా శిక్షణ ఇస్తున్నామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ స్మశాన స్థలాల సమస్య ఉన్న గ్రామాలకు అందుబాటులోని ప్రభుత్వ స్థలాలను నెల రోజుల్లోగా కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కుల ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్లో త్వరగా వచ్చేలా చూస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల మూడవ సోమవారం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కమ్యూనిటీ హాల్స్ కూడా త్వరగా నిర్మించేలా చూస్తామన్నారు. అట్రాసిటీ కేసులలో బాధితులకు పరిహారం చెల్లింపులో ఎలాంటి పెండింగ్ లేదన్నారు. బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ పోలీసుల స్థాయిలో దర్యాప్తు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కేసుల దర్యాప్తు, దోషులకు శిక్షలు పడుతున్న తీరుపరంగా రాష్ట్రంలో టాప్ 5 జిల్లాలలో ప్రకాశం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే కమిటీ సభ్యులు తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచించారు. కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో విలీనమైన నేపథ్యంలో తమ ప్రాంతం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా స్మశాన స్థలాల సమస్య ఎక్కువగా ఉందని చెప్పారు. కొన్నిచోట్ల దారి సమస్య కూడా ఉందన్నారు. వీటి పై దృష్టి సారించి పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పి వెంకటరమణ, జడ్పీ సీఈవో చిరంజీవి, డిఆర్డిఏ పిడి నారాయణ, డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి వెంకటేశ్వరరావు, పలువురు జిల్లా స్థాయి అధికారులు, డీఎస్పీలు, కమిటీ సభ్యులు పల్లె మనీందర్ దేవ్, మొలతోటి గురవయ్య, పొన్నర్సు సునీత, యనమద్ని వెంకటేశ్వర్లు, కత్తి అన్నోజీ రావు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు గంగవరపు శ్యామ్ సుందర్, షేక్ మహమ్మద్ ఖాసిం, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శిక్షణా కాలంలో ఇచ్చే పారితోషకం రూ.12,500లకు పెంపు

పెంచిన్దన్నారు. ఈ రోజు నిర్వహించిన కవాతు చాల బాగుందన్నారు. పోలిస్ యూనిఫారం వేసుకొని న్యాయం, ధర్మం, చట్టాని, సమాజంలో సమస్యలకు న్యాయం చేయాలన్నారు. రానునున్న రోజులలో వస్తున్న సైబర్ క్రైం వంటి విభిన్న పోకడలపై ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. సుసిక్షితమైన శిక్షణ అనంతరం విధుల లో ప్రత్యక్షంగా చేరడం జరుగుతుందన్నారు. శాఖకు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని అన్నారు. అంతా తెలుసు అనే ధోరణి వీడి అవసరమైనప్పుడు సినియర్ల సలాహాలు, సూచనలు తీసుకోలన్నారు. పోలీస్ యూని ఫారం చూడగానే సమాజం గౌరవించేలా విధులు నిర్వర్తించాలని సూచించారు.














యూనిఫారం ఇచ్చిన పవర్ను గౌరవంగా చూసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ తొమ్మిది నెలల కఠోర శిక్షణ అనంతరం రాజ్యంగా బద్దంగా ప్రమాణం చేసుకొని నిజమైన కర్తవ్యంలోకి వచ్చే రోజని కొనియాడారు. ఈ శిక్షణా కాలెంలో వివిధ అంశముల పై శిక్షణ ఇవ్వడం జరిగిందని, శాంతి భద్రతలు, ప్రభుత్వం, ప్రజల నమ్మకాన్ని కాపాడాలన్నారు. విధుల పట్ల అంకిత భావం అవసరమన్నారు. యూనిఫారం ధరించగానే తెలియని అథారిటి వస్తుందని, చేసే ఉద్యోగాన్ని బట్టి గౌరవం పెరుగుతుందన్నారు. సమాజంలో పెరుగుతున్న సాంకేతికత, క్రైముల పట్ల ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలనారు. రాజ్యాంగ బద్దంగా చేసిన ప్రమాణాన్ని విధులలో చేరి నప్పటి నుండి పాటించాలన్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ శిక్షణ కు ముందు హాజరవ్వం జరిగిందని, అపుడే శిక్షణ పూర్తి అయి పాస్ అవుట్ పెరేడ్ కు హాజరవ్వడం అనంగంగా ఉందన్నారు. విధుల పట్ల విలువలు, ప్రిన్సిపల్స్ విధిగా పాటించాలన్నారు. ప్రజా సేవలో అంకిత భావంతో పని చేయాలన్నారు. శిక్షణ పొందిన వారిలో భాగా చదువుకొన్న వారు ఉన్నారని, వారు మరింత ముందుకు వెళ్ళేలా పోటీ పరీక్షలలో పోటీ పడాలని సూచించారు. శాఖ యొక్క అంచనాలను ఎప్పటికప్పుడు అంది పుచ్చుకోవాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ ఈ రోజు ఒక మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఆనంద దాయకమన్నారు. పది జిల్లాలను సుమారు 470 మంది శిక్షణ పొందారని తెలిపరు. శిక్షణ పొందిన వారిలో మంచి విద్యార్హతలు ఉన్న వారు ఉన్నారని, వారు పోటీ పరీక్షలో పోటి పది ఉన్నత స్థితికి చేరుకోవాలాన్నారు. పోలీస్ యూనిఫాం చూసి ప్రజలు మేలు జరుగుతుందనే దాన్ని కాపాడాలన్నారు. ప్రభుత్వం పోలీ శాఖలో 5757 పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. మరిన్ని కొత్త ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. తొలుత ఈ సందర్భంగా పోలీస్ శిక్షణా కాలేజి ప్రిన్సిపాల్ రాధిక శిక్షనా కార్యక్రమం గురించి వివరించారు. అనంతరం శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి వివిధ విభాగాల్లో పురస్కారాలు అందజేశారు. బెస్ట్ ఆల్‌రౌండర్, బెస్ట్ ఇండోర్ కర్నూలు జిల్లాకు చెందిన చాకలి ప్రత్యూష. బెస్ట్ అవుట్‌డోర్ విజయనగరం జిల్లాకు చెందిన నారపురెడ్డి పావని. బెస్ట్ ఫైరర్ కడప జిల్లాకు చెందిన అమ్మిరెడ్డి అరుణ. పరేడ్ కమాండర్ కడప జిల్లాకు చెందిన దద్దినాల చాముండేశ్వరిలకు అవార్డులు అందజేశారు.

# ఎస్సీ, ఎస్టీ కేసులు కట్టకుండా కట్టిన కేసులు

# ఫాల్స్ చేస్తున్న ఒంగోలు డిఎస్పీని బదిలీ చేయాలి

## సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామికి దళిత నేత నీలం ఫిర్యాదు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 24)**

సుప్రీంకోర్టు ఆదేశించిన చట్ట ప్రకారం ఎస్సీ ఎస్టీ కేసులు కట్టకుండా కట్టిన భల్వాన్మరణం కేసులను కూడా రిఫర్ చేస్తున్న ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావును బదిలీ చేయించాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలాబాల వీరాంజనేయ స్వామిని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కోరారు. గురువారం కలెక్టరేట్ లో జరిగిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి విచ్చేసిన మంత్రి స్వామిని కలిసి ఎస్సీ, ఎస్టీ కేసులు జిల్లాలో నమోదు కావడం లేదని, ఎస్సీ, ఎస్టీ కేసు కట్టమంటే ఎస్ఐలు, సీఐలు బాధితులపై కౌంటర్ కేసులు కడుతున్నారన్నారు. పోలీస్ స్టేషన్లో కూడా కేసుల సూచిక సంవత్సరాల వారిగా చూపించే



కేసుల పట్టికలో కూడా సైబర్ క్రైమ్, పోక్స్ కేసులు పేర్లు ఉన్నాయి, కానీ ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కేసులపేరు రాష్ట్రవ్యాప్తంగా తొలగించారన్నారు. జిల్లా ఎస్పీల నేర సమీక్ష సమావేశంలో కూడా ఎస్సీ ఎస్టీ కేసుల చార్జిషీట్ ఫైలింగ్ నిందితుల అరెస్టు ల గురించి చర్చించడం లేదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎటువంటి విచారణ లేకుండానే ఎస్సీ, ఎస్టీ కేసులు కట్టాలని,ఉన్నత అధికారులు అనుమతి లేకుండా ఏ ప్రభుత్వ ఉద్యోగి నైన అరెస్టు చేయాలని ఇచ్చిన ప్రభుత్వ జీవోలను కూడా పోలీస్ అధికారులు పాటించటం లేదన్నారు. కనిగిరిలో కుడుముల ప్రకాశం అను మాదిగ యువకుడిని రజికులు దాడి చేస్తే,,కేసు కట్టలేదని,చనిపోయిన తర్వాత కేసు కట్టారన్నారు. కందుకూరులో రమ్య అను మాల యువతి పై లింగసముద్రం మండలం పెద్ద పావని గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ రషీద్ లైంగిక దాడి చేస్తే ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కట్టలేదన్నారు. కొండేపి మండలం అనగర్లపూడి కి చెందిన వైసిపి నాయకుల బ్యార్నీ ని కంకణాల సుందర్రావు అను దళితుడిచే పని చేయించుకొని కూలి డబ్బులు ఎగ్గొడితే జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా, లేబర్ కమిషన్‌కి ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదన్నారు. కొండేపి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వైసిపి యజమానులపై కొండేపి ఎస్ఐ,సిఐలు కూడబలుక్కొని కేసు కట్టకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. దర్శిలో మాదిగల దొరబీడు భూమిని కబ్జా చేసిన వైసిపి నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి ముఠాను ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ప్రకారం దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణ అరెస్టు చేయక కాలయాపన చేస్తున్నారన్నారు. ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు నాగులప్పలపాడు పోలీస్ స్టేషన్‌లో నమోదైన కందుల ప్రవీణ్‌ను ప్రేమించి హని ట్రాప్ చేసిన తెలుగుదేశం యువతులు మోసం చేసి పోలీసుల వేధింపులకు గురి చేస్తే మెయిల్ ఆధారాలు, సాక్షులు చెప్పిన విచారించి కందుల ప్రవీణ్ ఎస్సీ, ఎస్టీ కేసును ఫాల్స్ గా చేశారన్నారు. అలాగే ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో నమోదైన శాంతి వర్ధన్ చెల్లెలను తెలుగుదేశం పార్టీకి చెందిన కులాలవారు లైంగికంగా వేదిస్తే మరియు ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కట్టిన ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు నిందితులకు సపోర్ట్ చేస్తున్నారు . మైనర్ దళిత బాలిక కోర్టులో సాక్ష్యం చెప్పి నా మరో 9 మంది ప్రత్యక్ష సాక్షులు దగ్గర స్టేట్మెంట్ తీసుకొని కూడా ఒంగోలు డిఎస్పి ఆ కేసును కూడా ఫాల్స్‌గా రిఫర్ చేశారన్నాడు. ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన దాసరి అలేఖ్య అను మాల యువతి ని షేక్ బాబు అను యువకుడు కత్తితో పొడిచి హత్యాయత్నం చేస్తే అత్యాయత్నం కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్, చార్జిషిట్‌లో కూడా కులం పేరుతో తిట్టి అవమానించినట్లు కోర్టుకు తెలిపారు. కానీ ఎస్సీ, ఎస్టీ యాక్ట్ లేదన్నారు. ఒంగోలు డివిజన్లో ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు కాకుండా, నమోదైన కేసులకు కౌంటర్ కేసులు పెట్టిస్తూ బలవన్మరణం, హత్యాయత్నం, సాక్షాలు చెప్పిన ఫోక్సో కేసులను కూడా తారుమారు చేస్తున్న ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావును బదిలీ చేయించాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి నీలం నాగేంద్ర ఫిర్యాదు చేశారు. ఆయన వెంట మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య, కాకుమాను రవి, మేడికొండ మురళి, దేవరపల్లి గోపి, బాధితులు ఉన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు టీడీపీ నాయకుల పరామర్శ



**(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, సెప్టంబర్ 24)**

మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ కొణిజేటి చేనేతపూరులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబాలను టీడీపీ నాయకులు పరామర్శించారు. చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు బాధితులను కలిసి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే తరఫున పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు కీర్తి పూర్ణ రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాచర్ల పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### ఎమ్మెల్యే జూలకంటి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 24)**

మాచర్ల పట్టణ అభివృద్ధిలో పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, రియల్ ఎస్టేట్ సంస్థలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకాంక్షించారు. గురువారం స్థానిక శ్రీశైలం రోడ్ లోని ఇండియన్ గ్యాస్ గూడెం ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న శ్రీ బాలాజీ టౌన్ షిప్ వెంచర్ బ్రోచర్ లాంచింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం బ్రోచర్ ను ఆవిష్కరించి, సంస్థ డెవలపర్స్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు, కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, రాజబోయిన మధు, కళ్ళం రామాంజి రెడ్డి, గుండు కృష్ణమూర్తి, మందలపు రామకృష్ణ, వీరాస్వామి, మద్దిగపు పెద వెంకట్రామిరెడ్డి, వజం నాయక్, తదితరులు పాల్గొన్నారు.


## మాచర్ల పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### ఎమ్మెల్యే జూలకంటి





**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 24)**

మాచర్ల పట్టణ అభివృద్ధిలో పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, రియల్ ఎస్టేట్ సంస్థలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకాంక్షించారు. గురువారం స్థానిక శ్రీశైలం రోడ్ లోని ఇండియన్ గ్యాస్ గూడెం ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న శ్రీ బాలాజీ టౌన్ షిప్ వెంచర్ బ్రోచర్ లాంచింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం బ్రోచర్ ను ఆవిష్కరించి, సంస్థ డెవలపర్స్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు, కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, రాజబోయిన మధు, కళ్ళం రామాంజి రెడ్డి, గుండు కృష్ణమూర్తి, మందలపు రామకృష్ణ, వీరాస్వామి, మద్దిగపు పెద వెంకట్రామిరెడ్డి, వజం నాయక్, తదితరులు పాల్గొన్నారు.


## ఇక సెలవయ్యా...గణపయ్యా

## వైభవంగా వినాయకుని నిమజ్జనం కార్యక్రమం

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 24)**

బద్వేల్ మున్సిపాలిటీ పరిధి నాలుగు రోడ్ల కూడలి ఆర్యవైశ్య వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 11 రోజులుగా వినాయకునికి వివిధ రకాల ప్రత్యేక కార్యక్రమాలు జిల్లాకే తలమానికంగా నిర్వహించడం జరిగింది. చివరి రోజు గురువారం తెల్లవారుజాము నుండి వినాయకునికి వేద పండితులు శుభ నరసయ్య స్వామి బృందం ఆధ్వర్యంలో స్వామివారికి రకరకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. స్వామి వారి వద్ద 11 రోజులపాటు వైభవంగా ప్రత్యేక పూజలతో నిర్వహించిన స్వామి వారి లడ్డు ప్రసాదం, కలశం, చెంబు, వివిధ రకాల స్వామివారి ప్రసాదాలను ఒకరికొకరు పోటాపోటా పడి స్వామివారి ప్రసాదాలను సవాల్ రూపంలో దక్కించుకున్నారు. స్వామివారి ప్రసాదాలను దక్కించుకున్న పలువురు భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు కెవి సుబ్బారావు, దొంతంశెట్టి జయకుమార్, జొన్నలగడ్డ సుధాకర్, సముద్రాల సురేష్ బాబు, కనుమరుల పూటీ మస్తాన్ రాజా, ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, సగల సురేష్, పైడిమర్రి సురేష్‌బాబు, జొన్నలగడ్డ శేఖర్, రాజా, పెసల సుబ్రహ్మణ్యం, సుదర్శన్ సురేంద్ర, విశ్వ, బుల్లబ్బాయి బ్యాచ్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు స్వామి వారి ప్రసాదాలు దక్కించుకున్న వారికి ప్రత్యేక బ్యాండ్ మేళ తాళాలతో వారి స్వగృహం వద్దకు తీసుకువెళ్లి వారికి స్వామి వారి అనుగ్రహం కలగాలని కోరారు. అనంతరం ప్రత్యేక వాహనంలో క్రేన్ ద్వారా ఇక సెలవయ్య గణపయ్య అంటూ స్వామివారిని మేరమనితో నిమజ్జనం కార్యక్రమానికి తరలించారు. స్వామివారి మెరమణిలో వివిధ రకాల ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు బాణాసంచా పలువురిని ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. అడుగడుగునా స్వామివారికి భక్తులు మంచినీరు వారు పోసి కొబ్బరికాయ సమర్పించుకొని భక్తిశ్రద్ధలతో తమ కోరికలను తీర్చుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు బుల్లెబ్బాయి బ్యాచ్ సహకారంతో ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు. వినాయకుని వద్ద లడ్డు ప్రసాదం ఉరిమి రమేష్ సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారులు సముద్రాల రాధాకృష్ణమూర్తి జిల్లా మెడికల్ కమిటీ చైర్మన్ దర్శ సుబ్బరాజా ఎగ్జిక్యూటివ్ నెంబర్ చాట కొండు సుబ్బారావు, దర్శి సుబ్రహ్మణ్యం, చిన్ని భాస్కరరావు, అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ సముద్రాల విజయ్ కుమార్, కొలిశెట్టి సుబ్బారావు, వల్లంకొండు శివకుమార్, సముద్రాల భరత్ కుమార్, లక్ష్మయ్య ముచ్చర్ల, వెంకటసుబ్బయ్య, మేధా హల్లు భార్గవ్, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు, బుల్లబ్బాయి బ్యాచ్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.







## అగ్నిప్రమాదల పై అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మెల్యే జూలకంటి







**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 24)**

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. గురువారం స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ప్రభుత్వం మంజూరు చేసి నూతన ఫైర్ ఇంజన్ వాహనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వాహనానికి పచ్చజెండా ఊపి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రమాదాల సమయంలో అగ్నిమాపక సిబ్బంది పోషించే కీలకపాత్ర ప్రశంసనీయమన్నారు. విపత్తుల సమయంలో ప్రజల భద్రత కోసం కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, కట్టుదిట్టమైన సంరక్షణ చర్యలు తీసుకుంటుందని వివరించారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, గోగుల వెంకటరామిరెడ్డి,కొమెర శివ, జానీ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)

జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ హర్షిణి మహిళా ఇంజినీరింగ్, సాంకేతిక కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వివిధ సేవా, అవగాహన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ శతజయంతి సంవత్సరం అయిన 1969 సెప్టెంబరు 24వ తేదీన జాతీయ సేవా పథకం ప్రారంభమైంది. విద్యార్థుల్లో సేవా భావం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, దేశ సేవ పట్ల నిబద్ధతను పెంపొందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని సామాజిక సేవ, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం, విద్య, ప్రజల్లో సామాజిక అవగాహన వంటి అంశాలపై వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. "నేను కాదు-నీవు" అనే జాతీయ సేవా పథకం ఆశయానికి అనుగుణంగా సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సేవ చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, కార్యదర్శి, కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డైరెక్టర్ గోరంట్ల హర్షిత్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుధీర్ చక్రవర్తి, సమన్వయకర్త టి రామ పిచ్చయ్య, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో జాతీయ సేవా పథకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యతో పాటు సమాజ సేవకు కూడా యువత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, సేవా దృక్పథం పెంపొందుతాయని పేర్కొన్నారు. సమాజ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తమ వంతు సహకారం అందించాలని విద్యార్థులకు సూచించారు. జాతీయ సేవా పథకం సమన్వయకర్త టి రామ పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థినుల్లో సామాజిక బాధ్యత, సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు నిరంతరం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థినులు జాతీయ సేవా ప్రతిజ్ఞ స్వీకరించారు. సమాజ సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తామని, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం, విద్య, సామాజిక అవగాహన వంటి అంశాల్లో ప్రజలకు చైతన్యం కల్పించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పలువురు జాతీయ సేవా పథకం విద్యార్థి స్వచ్ఛంద సేవకులు మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా తమలో సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతున్నాయని తెలిపారు. సమాజంలో అవసరమైన మార్పు తీసుకురావడంలో యువత చురుకైన పాత్ర పోషించాలని, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల్లో నిరంతరం పాల్గొంటామని పేర్కొన్నారు.




## ఒంగోలు పారిశుధ్య కార్మికులకు ఒక నెల బోనస్, రెండు జతల బట్టలు ఇవ్వాలంటూ నిరసన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)

ఒంగోలు మున్సిపాలిటీ 150 సంవత్సరాలు సందర్భంగా గిన్నిస్ బుక్ ఒంగోలు మున్సిపాలిటీ అవార్డు రావటానికి కీలకపాత్ర పోషించిన పారిశుధ్య కార్మికులకు ఒక నెల బోనస్, రెండు జతలు బట్టలు ఇవ్వాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఒంగోలు మున్సిపాలిటీ ఒకటో డిజిటల్ పాయింట్ వద్ద యూనియన్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టడం




జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు తంగిరాల మహేష్ మాట్లాడుతూ ఒంగోలు మున్సిపాలిటీ 150 సంవత్సరాలు వేడుకలు, ఉత్సవాలు, అలాగే ఈ నెల 19వ తేదీన ఒంగోలు నగరంలో తడి చెత్త, పొడి చెత్త స్పెషల్ డ్రైవ్ కింద స్పెషల్ డ్రైవ్ క్యాంపెయిన్ కార్యక్రమం చేయటం జరిగిందన్నారు. ఒంగోలు నగరంలో 80,000 ఉన్న కుటుంబాలకు ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త అని వేరు చేసి కార్మికులు పనిచేయటం వలన ఒంగోలు మున్సిపాలిటీకి ప్రజా ప్రతినిధులు, అధికారులకు గిన్నిస్ బుక్ అవార్డు బహుమతి రావడం జరిగిందన్నారు. అలాగే నగరాన్ని నిరంతరం పరిశ్రమల్ని పరిశుభ్రం చేస్తూ ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేస్తూ వీధులను ఆ నగర అభివృద్ధిలో పారిశుధ్య కార్మికుల శ్రమ చాలా గౌరవమైనదన్నారు. పారిశుధ్య కార్మికుల శ్రమ ఎంతో కీలకమైందన్నారు. 150 సంవత్సరాల వేడుకలు, ఉత్సవాలు జరిగే సందర్భంలో పరిస్థితి కార్మికులకు ఒక నెల బోనస్, రెండు జతల బట్టలు, ఇల్లు లేని ప్రతి కార్మికుడికి రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు, కార్మికులు ఉంటున్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా నేటికీ స్పందన లేకపోగా సమస్యలు పరిష్కారం చేస్తామని కనీస హామీ కూడా లేని నేపథ్యంలో ఈ నిరసన కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి టి విజయమ్మ, నగర నాయకులు ఎ రవికుమార్, ఎమ్ బాబు, సిహెచ్ అక్కేశ్వరరావు, అంకరాజు, కొత్త వెంకటరమణ, కె రాణి, తదితరులు పాల్గొన్నారు.

## 29న జరిగే ప్రకాశం జిల్లా ట్రాన్స్ పోర్టు కార్మికుల 3వ మహాసభలను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనువాసులు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 24)




ఆటో కార్మికుల పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెనాల్టీలు రూపంలో, చలానాల రూపంలో భారం మోపుతుందని ప్రకాశం జిల్లా ఆటోవర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ కార్యదర్శి జి శ్రీనువాసులు తీవ్రంగా ఖండించారు. మహాసభల జయప్రదం కొరకు జరుగుతున్న టూర్ లో భాగంగా ఉలవపాడు వచ్చిన సందర్భంగా ఉలవపాడులోని సింగరాయకొండ ఆటో స్టాండ్‌లో ఆటో కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడుతూ 2019లో వచ్చిన మోటార్ వెహికల్ చట్టం వలన ఆటో కార్మికులపై దెబ్బ పడిందన్నారు. దానిలో సవరణ కోసం సిఐటియు దేశవ్యాప్తంగా పోరాడి అనేక సవరణలు తీసుకొచ్చిందని తెలిపారు.లేబర్ కోడ్స్ వచ్చిన తర్వాత రవాణారంగ కార్మికుల పరిస్థితులు మరింత దుర్భరంగా తయారయ్యాయని అన్నారు. రాష్ట్రంలో శ్రీ శక్తి పథకం క్రింద ఫ్రీ బస్సులు వచ్చిన కారణంగా ఆటో కార్మికుల జీవన ఉపాధి పూర్తిగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు. లైసెన్సుల విధానంలో పెను మార్పులు రావటం వలన ఆటో రంగం కుదేలవటానికి ఇదే ప్రధానమైన కారణమయింది. ఆటో కార్మికుల పట్ల చిన్నచూపు తీవ్రంగా కనిపిస్తుఉంది. అనేకమందికి వాహన మిత్ర డబ్బులు ఈ రోజుకి పడని పరిస్థితి కనపడుతుంది. కుటుంబానికి 30 వేల రూపాయలు ఖర్చు ఉండగా ఆటో కార్మికులు 16 గంటలు పని చేస్తే ఖర్చులు 200 కంటే మిగలటం లేదు. సెప్టెంబర్ 29న ప్రకాశం జిల్లా ఆటో యూనియన్ మహాసభలు ఒంగోలు లోని సిఐటియు కార్యాలయం నందు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఎన్ శివాజీ ముజఫర్ అహ్మద్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాలం సుబ్బారావు ముప్పా రమేష్ ఆటో యూనియన్ జిల్లా తంబి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతారని తెలిపారు. కావున ఆటో కార్మిక సోదరులందరూ ఈ నెల 29న ఉదయం 9 గంటలకి ఒంగోలు సిఐటియూ కార్యాలయం చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీ కుమార్, సిఐటియు మండల సహాయ కార్యదర్శి ఎస్‌డి జహీర్, ఉలవపాడు మండల ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఏ రాజా రామ్, నాయకులు కొమరగిరి వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, కంచర్ల శ్రీనువాసులు, రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

## మా ఇన్సెంటివ్ ఎవరు తీసుకున్నారు

(షణ్ముఖ వెలుగు, యద్దనపూడి, సెప్టెంబర్ 24)

డిఆర్‌డిఏ వెలుగులో 2024 సెప్టెంబర్, అక్టోబర్ కు ముందు గ్రామ సంఘాల విఓఎలుగా పనిచేస్తున్నటువంటి వారు 14 మందిని యద్దనపూడి మండలంలో ఏ కారణం లేకుండా అకారణంగా అధికారులు వారి స్వలాభం కోసమా లేదా ఎవరి మెప్పు కోసమో తొలగించారు. వీరిలో 95 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు మాత్రమే ఉన్నారు. ఓసి వారిని తొలగించ లేదు. కూటమి ప్రభుత్వం వచ్చినాక ఈ విధంగా పేద వారిని తొలగించడం జరిగింది. అయితే తొలగించిన వారు విఓఏలు గా విధులు నిర్వహించిన సమయంలో వారు స్త్రీ నిధి రుణాలు ఇప్పించడం జరిగింది. వారు ఇప్పించిన రుణాలకు సంబంధించి ఇన్సెంటివ్ విడుదల అయింది. ఇన్సెంటివ్ పాత వారికే చెక్కు ద్వారా ఇవ్వమని జిల్లా అధికారులు చెప్పారు. అయితే పాత వారిలో కొంత మంది ఇవ్వ లేదు. మాకు రావలసిన ఇన్సెంటివ్ ఎవరు తీసుకున్నారు. ఎపిఎం, సిసిల లేక అధికారులా అని ఇన్సెంటివ్ రానివారు ప్రశ్నిస్తూ తమ ఇన్సెంటివ్ తమకే ఇవ్వాలని కోరుతున్నారు. వచ్చిన ఇన్సెంటివ్ ఎవరు పని చేశారో వారికి ఇవ్వాలని జిల్లా అధికారులు ఆదేశించినప్పటికీ స్థానికంగా ఉన్నటువంటి వెలుగు సిబ్బంది వారికి చెల్లించలేదు. ఇది ఏమి అన్యాయం అని బాధితులు ఆవేదన చెబుతున్నారు. తమ ఇన్సెంటివ్ ఎవరు తీసుకున్నారు... వెలుగు సిబ్బందా, మండల సమాఖ్య వారా అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. జిల్లా అధికారులు ఈ విషయం పై విచారణ చేసి తమ ఇన్సింటివ్‌ను తమకే ఇవ్వాలని బాధితులు కోరుతున్నారు. యద్దనపూడి మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌ను ఈ విషయం పై వివరణ కోరగా ఇన్సెంటివ్ వచ్చిన విషయం తనకు తెలుసుని, పాత వారికే ఇవ్వమని చెప్పామన్నారు. అయితే అర్హులకు ఇచ్చింది లేనిది వెలుగు ఎపియంను అడిగి తెలుసుకొని, ఇవ్వని వారికి ఇప్పిస్తామని తెలిపారు.

## మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 24)

ఉలవపాడు మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా నియమితులైన ఫిషరీస్ జాయింట్ డైరక్టర్ సి హెచ్ శ్రీనివాసరావు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఆయనకు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులకు క్రియేటివ్, కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహన




(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 24)

మండలంలోని స్థానిక జెడ్పి హైస్కూలు నందు గురువారం బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో డిఐసిఇ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆర్ లావణ్య, ఎ వి ముత్యాలమ్మలు విద్యార్థులకు వివిధ రకాల స్కిల్స్, సృజనాత్మకత, టీం వర్క్, క్రియేటివ్ థింకింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం వంటి విషయాలను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, సైన్స్, ఒకేషనల్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వికరణ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 24)

చిన్నగంజాం మండల పరిషత్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో గురువారం డి వెంకటేశ్వరరావు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఎంపిడిఓ కె ధనలక్ష్మి అధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వరరావుకి ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం డి.వెంకటేశ్వరరావు జిల్లా హ్యాండ్‌లూమ్స్‌కి అసిస్టెంట్ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించి మండల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె ధనలక్ష్మి, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ల సుబ్రహ్మణ్యంకు ఘన నివాళులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 24)
కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ళ సుబ్రహ్మణ్యం పార్థివ దేహాన్ని వారి నివాసము నుండి గాంధీ నగర్ లోని కాపునాడు కార్యాలయం నందు సందర్శనార్థం ఉంచారు. ఆయన అకాల మరణానికి చింతిస్తూ ఒంగోలు పార్లమెంట్ కాపునాడు నుంచి ఘనంగా నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాపునాడు పార్లమెంట్ అధ్యక్షులు పోగుల మల్లికార్జునరావు, జోన్ 4 మహిళా అధ్యక్షురాలు కొల్లా భువనేశ్వరి, జనరల్ సెక్రెటరీ దాసరి పిచ్చయ్య నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీమన్నారాయణ, ఉపాధ్యక్షులు చెంగలశెట్టి సుధాకర్, కాపునాడు మార్కాపురం జిల్లా కన్వీనర్ వెలుగోలు కాశీ విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో 9వ రాష్ట్రీయ పోషణ మాస ఉత్సవాలు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 24)
పొదిలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కాటూరివారిపాలెం ఎస్టి అంగన్వాడీ కేంద్రంలో 9వ రాష్ట్రీయ పోషణ మాస ఉత్సవాల కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ సుధా మారుతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో సమాజ భాగస్వామ్యం తద్వారా బలమైన అంగన్వాడీ కేంద్రాన్ని తయారు చేయడం మన అంగన్వాడి మన బాధ్యత అనే అంశం మీద సెక్టార్స్ స్థాయిలో పోషణ ఆహార ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. గర్భవతులు, బాలింతలకి ప్రీస్కూల్ తల్లులతో బాలామృతం తల్లులకు అందరికీ కూడా ప్రోటీన్ యొక్క ఆవశ్యకత, ప్రోటీన్ దేనిలో ఎక్కువగా ఉంటుంది, తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రోటీన్ ఉండే ఆహార పదార్థాలు ఎలా తయారు చేసుకుని తినాలి, ప్రోటీన్ డెఫిషియన్స్‌ని ఎలా మనం అధిగమించాలి అనే అంశం మీద వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంకొండ విజయలక్ష్మి హాజరై పలు విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న లక్ష్మి, సుభాషిణి, జూనియర్ అసిస్టెంట్ మేఘన, సెక్టార్ పరిధిలోని 23 మంది అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా బాధ్యత స్వీకరించిన పి నాగమణి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 24)
ఎంపీపీల పదవీకాలం ముగియటంతో పొన్నలూరు మండల ప్రత్యేక అధికారిగా డివిజనల్ డెవలప్మెంట్ అధికారి పి నాగమణి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ మండల పరిషత్ కు సంబంధించిన పరిపాలన వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందాల్సిన సేవలు అభివృద్ధి కార్యక్రమాలు కు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగించాలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు ముందుండాలి

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపు
## చుండి మోడల్ స్కూల్‌లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

(షణ్ముఖ వెలుగు, వలేటివారిపాలెం, సెప్టంబర్ 24)
పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు ముందుండాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని చుండి మోడల్ స్కూల్‌లో మొక్కలునాటే కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం పాల్గొన్నారు. అల్ట్రా డెన్సిటీ ప్లాంటేషన్ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు డ్వామా పీడీ వెంకటేశ్వర్లు, పలువురు అధికారులు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి కన్నెర్ర చేస్తే ఏమవుతుందో ఇటీవల నేపాల్ లో వచ్చిన వరదలను గమనిస్తే తెలుస్తుందన్నారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటే, ఇలాంటి విపత్తులు వస్తాయన్నారు. ఈ దశాబ్దంలో వాతావరణంలో విపరీతమైన మార్పులు వచ్చాయని, వర్షాలు తగ్గిపోయాయని, ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు కాలుష్యం పెరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా అనేక ఇబ్బందులు చూడాల్సి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో మనమందరం ప్రకృతిని కాపాడుకోవాలన్నారు. మొక్కలు ఎక్కువగా నాటి సంరక్షించాలి. విద్యార్థులు చిన్నప్పటి నుంచే మొక్కల పెంపకం అలవాటుగా మార్చుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు వారిలో చైతన్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పై కందుకూరు ప్రజలు పెట్టుకున్న నమ్మకానికి న్యాయం చేస్తూ, అభివృద్ధి కోసం ఎక్కువగా నిధులు తీసుకొస్తున్నాను. ప్రభుత్వ పెద్దలు, అధికారులతో మాట్లాడి, వారిని ఒప్పించి నిధులు మంజూరు చేయిస్తున్నాను. ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మోడల్ స్కూల్ లో వంటగది, మధ్యాహ్న భోజనం, క్లాసు రూములను పరిశీలించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు విద్యార్థులతో మాట్లాడారు. ఎలాంటి ఇబ్బంది వచ్చినా తనకు మెసేజ్ పెట్టవచ్చని, వెంటనే స్పందిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లావణ్య, ఎంపీడీవో శంకర్రావు, మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, డ్వామా ఏపీడి శ్రీనివాసరావు, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ వెంకటేశ్వర్, ఎస్ ఎంసి చైర్మన్ చొప్పర హనుమంతరావు, టీడీపీ నాయకులు చెరువుపల్లి మాల్యాద్రి, కామినేని వీరయ్య, కాకుమాని హర్ష, కామినేని అశోక్, తదితరులు పాల్గొన్నారు.









## తీవ్ర వాయుగుండం సంభవించే ముప్పు

### మార్కాపురం కలెక్టరేట్‌లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు
### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత
### అత్యవసర సహాయం కోసం 9248702556, 9248702557, 9248702558 నంబర్లను సంప్రదించాలి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టంబర్ 24)
పశ్చిమ, మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ఏర్పడిన దృష్ట్యా, జిల్లా యంత్రాంగం అప్రమత్తమై ముందస్తు రక్షణ చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరికల మేరకు జిల్లా వ్యాప్తంగా భారీ నుండి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజల రక్షణ, సహాయక చర్యల కోసం మార్కాపురం కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుండి 25 వరకు ఈ వాయుగుండం ప్రభావం ఉంటుందని, కావున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలెక్టరేట్ ప్రాంగణంలో నిరంతరం పనిచేసేలా సిబ్బందిని విధుల్లో నియమించినట్లు పేర్కొన్నారు.

కంట్రోల్ రూమ్ సమాచారం...

పనిచేసే సమయం : 24/7 (రెండు షిఫ్టులలో ఉదయం 8:00 నుండి రాత్రి 8:00 వరకు, రాత్రి 8:00 నుండి ఉదయం 8:00 వరకు) వివరాలకు 9248702556, 9248702557, 9248702558 నెంబర్లను సంప్రదించాలన్నారు.

కంట్రోల్ రూమ్ విధులు, కలెక్టర్ ఆదేశాలు :

ప్రజలు, తహసీల్దార్లు, ప్రత్యేక అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు ఇచ్చే ఫిర్యాదులు, సమాచారాన్ని నమోదు చేసి వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించడం. స్వీకరించిన నివేదికలను వెంటనే జిల్లా రెవెన్యూ అధికారి ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం. రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులకు ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని తెలియజేస్తూ సమన్వయం చేసుకోవడం. విధుల్లో కేటాయించిన సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం వహించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రాకూడదని, సహాయం కోసం కంట్రోల్ రూమ్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## వైభవంగా ముగిసిన వినాయక చవితి ఉత్సవాలు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 24)
బద్వేల్ పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో విఎస్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా 11 రోజులపాటు విఎస్ యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వినాయకునికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. గురువారం 11వ రోజు స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి వద్ద ఉంచిన వివిధ రకాల ప్రత్యేక ప్రసాదాలను పలువురు భక్తులు పోటాపోటీగా దక్కించుకున్నారు. అనంతరం ఇక సెలవయ్య గణపయ్య అంటూ స్వామివారిని ప్రత్యేక వాహనాలలో నిమజ్జనశీ కార్యక్రమానికి తరలించారు. స్వామివారి మెరమణి వెంబటి వివిధ రకాల ప్రత్యేక సాంస్కృతి కార్యక్రమాలు



నిర్వహిస్తుంటూ పలువురిని ఆకట్టుకునే విధంగా చేపట్టారు. స్వామివారికి పలువురు భక్తులు కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. అలాగే స్వామివారి భక్తులకు విఎస్ యూత్ కమిటీ సభ్యులు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, కమిటీ సభ్యులు, విఎస్ యూత్ కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన దళిత నాయకుడు చీకటి గోపి హత్యకు గురైతే జనసేన సనాతన స్టార్ పవన్ కళ్యాణ్ ఎందుకు పరామర్శించలేదు?

**వీరయ్య చౌదరి, లక్ష్మీ నాయుడులు హత్యకు గురైతే పరామర్శించిన దళిత హోంమంత్రి, క్రాంతి మాదిగ, చీకటి గోపి మాలలు హత్యలకు గురైతే పరామర్శకు పంపని చంద్రబాబు**

**చీకటి గోపిని లాకప్ డెత్ చేసిన తాటికొండ సీఐ, ఎస్ఐలను హత్యా నేరం పై అరెస్టు చేయాలి**

**అద్దంకి నిరసన కార్యక్రమంలో దళిత నేత నీలం డిమాండ్**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 24)

గుంటూరు జిల్లా తాటికొండ పోలీస్ స్టేషన్లో చీకటి గోపిని లాకప్ డెత్ చేయించిన తెలుగుదేశం నాయకుడు నెల్లూరు ప్రసాద్ మరియు లాకప్ డెత్ చేసిన తాటికొండ సీఐ ఉమేష్ పోలీస్ గ్యాంగ్‌ను అత్యా నేరం పై దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేందర్ రావు డిమాండ్ చేశారు. గురువారం అద్దంకి అంబేద్కర్ విగ్రహం వద్ద చీకటి గోపి లాకప్ డెత్ అంతకులను అరెస్టు చేయాలని గోపి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నేను నాగేంద్రరావు మాట్లాడుతూ తాటికొండ పోలీస్ స్టేషన్లో పొన్నకల్లు గ్రామానికి చెందిన చీకటి గోపి అను జనసేన నాయకుడిని గ్రామ తెలుగుదేశం నాయకుడైన నెల్లూరు ప్రసాద్ అను నాయకుడు దొంగతనం నేరం మోపి పోలీస్ లాకప్ డెత్ చేయించాడన్నారు. సనాతన స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు ఫంక్షన్లు రక్తదాన శిబిరాలు తన ఆటో పై కూడా పవన్ కళ్యాణ్ ఫోటోలు వేసుకున్న చీకటి గోపి అను జనసేన నాయకుడిపై అదే గ్రామానికి చెందిన నెల్లూరు ప్రసాద్ తెలుగుదేశం నాయకులు కక్షపెంచుకున్నాడు అన్నారు. ఆధిపత్య పోరులో భాగంగా చిత్త జల్లు గోపి అను మాదిగ ఆటో డ్రైవర్ నెల్లూరు ప్రసాద్ ఉంగరం తీసుకొని కొదవ పెట్టుకుంటే ఎటువంటి సంబంధం లేని చీకటి గోపి అనుమాల యువకుడిని దొంగతనం నేరం మోపి తాటికొండ పోలీస్ స్టేషన్లో చిత్రహింసలు పెట్టారన్నారు. పోలీస్ చిత్రహింసలకు గురై చీకటి గోపి ఈనెల 1వ తేదీన గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో చనిపోయాడు అన్నారు. మేము చీకటి గోపి ఇంటికి వెళ్లి పరామర్శించి వాస్తవాలను మీడియా ద్వారా ప్రజల ముందు ఉంచామన్నారు. కానీ చీకటి గోపి అనారోగ్యంతో చనిపోయాడని తుళ్లూరు డిఎస్పి పచ్చని ఖాకి చెప్పాడన్నారు. తాము మరల గుంటూరు కలెక్టరేట్ ముందు వామపక్ష, కుల సంఘాలతో కలిసి చీకటి గోపి హత్యపై నిరసన తెలియజేశామని గుంటూరు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేశామన్నారు. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ చీకటి గోపి హత్య పై అధికారిచే సిట్ ఏర్పాటు చేశాడన్నారు. చీకటి గోపి పోలీసు లాకప్ డెత్ గురైతే మాజీ మంత్రి, ప్రస్తుత తాటికొండ మాల సామాజిక వర్గానికి చెందిన తెనాలి శ్రావణ్ కుమార్ 25 రోజులైన గోపి కుటుంబాన్ని పరామర్శించకపోవడంలో కూటమి ప్రభుత్వంలో దళిత ఎమ్మెల్యేల చెంచాగిరికి నిదర్శనం అన్నారు. అలాగే ఒంగోలులో వీరయ్య చౌదరి అను తెలుగుదేశం నాయకుడిని సాటి కులం వారే హత్య చేస్తే హుటాహుటిన దళిత హోంమంత్రి అనిత వచ్చి అంత్యక్రియలు అయ్యేవరకు ఉందన్నారు. గుడ్లూరు మండలం దారకానిపాడులో లక్ష్మీనాయుడు అను కాపు కులస్తుడుని తెలుగుదేశం నాయకుడు కమ్మగా హత్య చేస్తే హోం మంత్రి అనిత వచ్చి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చిందన్నారు. కమ్మలు, కాపులు హత్యకు గురైతే పరామర్శిస్తున్న దళిత హోంమంత్రి అనిత విజయవాడలో కాంతి మాదిగ పోలీస్ వేధింపులకు బలవన్మరణం చెందిన ఘటనలోను తాడికొండ పోలీస్ స్టేషన్ లో పోలీస్ హత్యకు గురైన చీకటి గోపి కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదన్నారు. పవన్ కళ్యాణ్ కాపు రాజకీయానికి భయపడి లక్ష్మీనాయుడు హత్య కేసులో రూ.25 లక్షలు భూమి కొనిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చీకటి గోపి కుటుంబానికి కూడా లక్ష్మీనాయుడు ప్యాకేజీ రూ.25 లక్షలు, నాలుగు ఎకరాలు భూమి వినా ఇప్పించాలన్నారు. జనసేన నాయకుడు చీకటి గోపిని లాకప్ డెత్ చేయించిన తెలుగుదేశం నాయకుడు నెల్లూరు ప్రసాద్‌తో పాటు తెలుగుదేశం నాయకులు తాటికొండ సిఐ ఉమేష్ కమ్మని ఖాకీ గ్యాంగ్ హత్య, ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ప్రకారం అరెస్టు చేయాలని నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. చీకటి గోపి కేసులో కిరాతక తాటికొండ పోలీస్ గ్యాంగ్ ను అరెస్టు చేయాలని, కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని పవన్ కళ్యాణ్, హోం మంత్రి అనిత డౌన్ డౌన్ అంటూ నిరసనకారులు నినాదాలు చేశారు. ఈ క్రమంలో యానాది సంక్షేమ సమితి నాయకులు ఆదినారాయణ, మైనారిటీ నాయకుడు ఉస్మాన్, మాలమహానాడు నాయకులు దారా అంజయ్య, కాకుమాను రవి, మేడికొండ మురళి, తదితరులు వున్నారు.



# అన్నా క్యాంటీన్ నిర్వహణ పై శిక్షణ



(షణ్ముఖ వెలుగు,సింగరాయకొండ, సెప్టెంబర్ 24)

సింగరాయకొండలోని అన్న క్యాంటీన్ నందు సిబ్బందికి గురువారం క్యాంటీన్ నిర్వహణ తీరు పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్పి, అన్న క్యాంటీన్ శిక్షణ అధికారి సౌజన్య పాల్గొని సిబ్బందికి అన్న క్యాంటీన్ పరిశుభ్రత, పనితీరు మెరుగుదల పై శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు ఆమె చెప్పారు. పేదవాని ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఆమె పేర్కొన్నారు. అలాంటి క్యాంటీన్ లలో ప్రజలకు పరిశుభ్రమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని సౌజన్య సూచించారు. కార్యక్రమంలో హెచ్‌కెఎం ఇంచార్జ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ మోర్చాల బలోపేతానికి విస్తృత కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 24)

రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు మార్కాపురం జిల్లా పరిధిలోని కనిగిరి నియోజకవర్గంలో పార్టీతో పాటు అన్ని మోర్చాలను బలోపేతం చేయడానికి విస్తృత కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో కనిగిరి టౌన్, పామూరు, సీఎస్ పురం మండలాల్లో బీజేపీ కార్యకర్తలు, మోర్చా నాయకులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో మార్కాపురం జిల్లా అధ్యక్షుడు పి వి కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదినేని లక్ష్మణ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మల్లెల గోమ్స్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జక్కి కరుణాకర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వెంకట లక్ష్మి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మట్టెమల్ల పుల్లయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షుడు వీరారెడ్డి, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడు మండలాల కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి, పార్టీ బలోపేతం, మోర్చాల విస్తరణ, క్షేత్రస్థాయిలో కార్యకర్తల భాగస్వామ్యం పెంపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి మోర్చాను మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు మరింత బలోపేతం చేసి, పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని నాయకులు సూచించారు. అలాగే మూడు మండలాల్లో పార్టీ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు, అన్ని మోర్చాల సమన్వయంతో సంస్థాగత బలోపేతానికి కృషి చేయాలని నిర్ణయించారు.

# ఎంపిపి కోమట్ల అంకమ్మరెడ్డికి ఘణ సన్మానం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 24)

తన ఐదేళ్ళా పదవీ కాలంలో మండలాభివృద్ధికి పాటు పడిపదవీ విరమణ చేస్తున్న సందర్భంగా చిన్నగంజాం మండల ఎంపిపి కోమట్ల అంకమ్మరెడ్డిని గురువారం చిన్నగంజాం ఆరోగ్య కేంద్రం నందు వైద్య సిబ్బంది అధ్వర్యంలో శాలువ కప్పి పూలమాలలు అందించి ఘణంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల వైద్యశాఖ అభివృద్ధికి అంకమ్మరెడ్డి చేసిన విశేష సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు పి సాయి శ్రీ చరణ్, కె కీర్తి సరోజ్, సిహెచ్ సిరివెన్నెల, పి ఝాన్సీ రాణి, 104 డిఇఓ పొదిలి రాఘవ, సూపరవైజర్స్ శ్రీధర్, ఉల్దా రాణి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయకుడిని దర్శించుకున్న ఆర్డీవో చంద్రమోహన్





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 24)

వినాయక చవితి పురస్కరించుకొని గురువారం బద్వేల్ మున్సిపాలిటీ పరిధి నాలుగు రోడ్ల కూడలిలో ఆర్యవైశ్య వినాయక ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా వినాయకుని దర్శించుకున్న బద్వేల్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ చంద్రమోహన్‌కు ఉత్సవ కమిటీ సభ్యులు పలువురు వారిని సాధర్వంగా ఆహ్వానం పలికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాలువతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆర్డిఓ చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రజలందరికీ వినాయకుని ఆశీర్వాదాలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు, పలువురు వ్యాపారస్తులు, ఆర్యవైశ్య ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు

# దువ్వూరులో మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్ పై పోలీసుల కాల్పులు

**కత్తితో పోలీసుల పై దాడికి యత్నం**

**కానిస్టేబుల్‌కు గాయాలు**

**జాకీర్ ఎడమ కాలికి బుల్లెట్**

**7 ఎర్రచందనం దుంగలు, రెండు వాహనాలు స్వాధీనం**

**పోలీసు సిబ్బందిని అభినందించిన ఎస్పీ నచికేత్ విశ్వనాథ్**






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, సెప్టెంబర్ 24)

దువ్వూరు మండలం జగనన్న కాలనీ సమీపంలో వాహనాల తనిఖీల సందర్భంగా మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్ జాకీర్‌పై పోలీసులు కాల్పులు జరిపారు. పోలీసుల కథనం ప్రకారం ఎర్రచందనం అక్రమ రవాణా పై అందిన సమాచారంతో దువ్వూరు ఎస్ఐ చిన్న పెద్దయ్య ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వచ్చిన ఐచర్ వాహనం, స్విఫ్ట్ డిజైర్ కారును గుర్తించి తనిఖీలు చేపట్టారు. స్విఫ్ట్ డిజైర్ కారులో ఉన్న జాకీర్‌ను పట్టుకునే ప్రయత్నం చేయగా, అతను కత్తితో ఎస్ఐ, పోలీసు సిబ్బందిపై దాడికి యత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో చాపాడు పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ చెన్నయ్యకు గాయాలయ్యాయి. పోలీసులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ జాకీర్ దాడికి యత్నించడంతో, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ఎస్ఐ చిన్న పెద్దయ్య తొలుత రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. అయినప్పటికీ దాడికి యత్నం కొనసాగడంతో మరోసారి కాల్పులు జరపగా జాకీర్ ఎడమ కాలికి బుల్లెట్ తగిలింది. గాయపడిన జాకీర్‌కు ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు. అతని వద్ద నుంచి 7 ఎర్రచందనం దుంగలు, రెండు వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్విఫ్ట్ డిజైర్ కారును సీజ్ చేశారు.

**జాకీర్ పై 99 క్రిమినల్ కేసులు :** పోలీసుల వివరాల ప్రకారం జాకీర్‌పై దాదాపు 99 క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయి. వీటిలో 82 ఎర్రచందనం అక్రమ రవాణా కేసులు ఉన్నాయని ఎస్పీ తెలిపారు. ఇప్పటికే నాలుగుసార్లు పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకున్నప్పటికీ ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

**గాయపడిన కానిస్టేబుల్‌ను పరామర్శించిన ఎస్పీ :** మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ చెన్నయ్యను కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పరామర్శించారు. చెన్నయ్య ఆరోగ్య పరిస్థితి పై వైద్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎర్రచందనం అక్రమ రవాణా పై జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు. జాకీర్‌ను పట్టుకునే క్రమంలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన మైదుకూరు డీఎస్పీతో పాటు శివశంకర్, ఎస్ఐ చిన్న పెద్దయ్య, కానిస్టేబుల్ చెన్నయ్య, ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. పోలీసుల అప్రమత్తత, సాహసోపేత చర్యలను ప్రత్యేకంగా ప్రశంసించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com